

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 20 | గురువారం 23, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

### భారత్‌ను పాక్ తాకితే

# 'డాట్ డాట్ డాట్'

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ ఏప్రిల్ 22 : పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటికి సరిగ్గా ఏడాది. పహల్గాం సమీపంలోని బైసరణ్ వ్యాలీలో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జర్మనీ పర్యటనలో ఉన్నప్పటికీ, అక్కడి నుంచే పాకిస్థాన్‌కు అత్యంత శక్తిమంతమైన హెచ్చరికలు జారీ చేశారు. "భారత్ తనంతట తానుగా ఎవరిపైనా దాడి చేయదు. కానీ మా పొరుగున ఒకే ఒక దేశం ఎప్పుడూ సమస్యలు సృష్టిస్తుంది. ఆ దేశం భారత్‌ను ప్రమాదంలో పడేయాలని చూస్తే... మన ప్రతిస్పందన 'డాట్, డాట్, డాట్' స్థాయిలో ఉంటుంది" అంటూ పాక్ పేరు ఎత్తకుండానే రాజ్‌నాథ్ గట్టిగా హెచ్చరించారు.

పహల్గాం దాడికి ప్రతీకారంగా గతేడాది మే నెలలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి 2లో

### సీఎంగా ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తిస్తారని

# అంబేద్కర్ ఊహించి ఉండరు : సుప్రీంకోర్టు





న్యూఢిల్లీ ఏప్రిల్ 22 : ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించే పరిస్థితి తలెత్తుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఎప్పుడూ ఊహించి ఉండరని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై అసహనం వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ వ్యవహారంలో రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ 'ఐప్యాక్'పై జరుగుతున్న ఈడీ విచారణలో ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు నేరుగా కలుగజేసుకోవడంపై సుప్రీంకోర్టు స్పందించింది. విచారణలో కలుగజేసుకోవడం సరికాదని పేర్కొంది. మమతా బెనర్జీ చర్యలు ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేలా ఉన్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బెంగాల్‌లో చోటుచేసుకున్న బొగ్గు కుంభకోణానికి సంబంధించి నమోదైన మనీలాండరింగ్ కేసును ఈడీ దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తులో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుంటున్నారంటూ ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పిటిషన్‌పై విచారణ 2లో

### ఎన్నికల చట్టాల ప్రకారం మాత్రమే

# విచారించాలి: సీఎం



### -సుప్రీంకోర్ట్ ఓటుకు నోటు కేసు

న్యూఢిల్లీ ఏప్రిల్ 22 : సీఎం రేవంత్ రెడ్డి తన పిటిషన్‌లో ఓటుకు నోటు కేసును అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల ప్రకారమే విచారించాలని కోరారు. ఈ కేసును క్రిమినల్ అవినీతి కేసుగా కాకుండా ఎన్నికల ఉల్లంఘనగా పరిగణించాలని ఆయన వాదించారు. హౌఓటుకు నోటు కేసులోమరో కీలక పరిణామం చోటుచేసుకుంది.

ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం ఈ కేసును మరో రెండు వారాల తర్వాత విచారిస్తామని తెలిపింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ విజయ్ బిష్ణోయ్ కూడా సభ్యుడిగా ఉన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఈ కేసు విచారణ జరిగింది. ముఖ్యంగా ఈ కేసులో రెండు కీలక పిటిషన్లు విచారణకు వచ్చాయి. ఒకటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కాగా, మరొకటి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కీలక నేత సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసినది. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట 2లో

### పిఠాపురం వివాదంపై

# సీఎం చంద్రబాబు సీరియస్

- టీడీపీ నేత వర్మ పై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి
- బహిరంగ గొడవలు వద్దు , క్రమశిక్షణముఖ్యం
- వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు రంగంలోకి దిగిన అధిష్ఠానం



అమరావతి ఏప్రిల్ 22 : కాకినాడ జిల్లా పిఠాపురంలో మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన నేతల మధ్య చెలరేగిన ప్రోటోకాల్ వివాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఫ్లెక్సీలో తన ఫొటో లేదన్న కారణంతో మొదలైన ఈ గొడవ, తోపులాట వరకు దారితీయడంపై ఆయన సీరియస్‌గా స్పందించారు. ఇలాంటి ఘటనలు కూటమికి నష్టం కలిగిస్తాయని, పునరావృతం కాకుండా చూడాలని పార్టీ నేతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

వివరాల్లోకి వెళితే... మంగళవారం పిఠాపురంలో జరిగిన 'పాడా' (పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) సమావేశం సందర్భంగా ఈ వివాదం రాజుకుంది. కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో లేకపోవడంపై టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో జనసేన నేత పెండెం దొరబాబు కలుగజేసుకోవడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం మొదలై, తోపులాటకు దారితీసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కూటమి శ్రేణుల్లో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం తన దృష్టికి రావడంతో సీఎం చంద్రబాబు వెంటనే స్పందించినట్లు 2లో




న్యూఢిల్లీ ఏప్రిల్ 22 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఉగ్రవాది' అని వ్యాఖ్యానించారన్న ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా, రాజకీయ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈవ్యాఖ్యలు ఉన్నాయని ఈసీభావిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్‌తో కూడిన ఉన్నత స్థాయి బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి ఖర్గే వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసింది. ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు విషం చిమ్మే వ్యాఖ్యలు చేశారని, రాజకీయాల్లో హద్దులు మీరేవారికి ఒక 2లో

### ఉద్యోగుల పాలిట

# నరరూప రాక్షసుడు జగన్

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ బాబు
-వెంకట్రామిరెడ్డి జగన్ హయాంలోనే సస్పెండ్ అయ్యారు



అమరావతి ఏప్రిల్ 22 : ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిచినందుకు వెంకట్రామిరెడ్డి జగన్ ప్రభుత్వంలోనే సస్పెండ్ అయ్యారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు మీరు తప్పు చేశారంటూ జగన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. జగన్ నిజం ఒప్పుకుంటున్నాడని, ఎందుకంటే ఆయన చేసిన తప్పులకు జైల్లో పెట్టకుండా చంద్రబాబు తప్పు చేశారని చురక అంటించారు. చంద్రబాబు ఆ తప్పు చేయడం వల్లే జగన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం 2లో

### బాలికల కాలేజీలో కోఎడ్యుకేషన్

# కాలేజీ ఎలా ఏర్పాటు చేస్తారు :ఏపీ హైకోర్టు




అమరావతి ఏప్రిల్ 22 : బాలికల కళాశాల ప్రాంగణంలో కోఎడ్యుకేషన్ కళాశాల ఏర్పాటు చేయడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. 50 సెంట్ల స్థలంలో కళాశాల ఎలా నిర్మిస్తారని ప్రశ్నించింది. విద్యాశాఖ అధికారుల తీరును తప్పుపట్టింది. యథాతథ స్థితిని పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. నంద్యాల అర్బన్ మండలం మూలసాగరం గ్రామంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన భూమిలో ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కొంతభూమిని కేటాయించడంపై న్యాయస్థానం తప్పుపట్టింది. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉర్దూ జూనియర్ కళాశాల నిర్మించడాన్ని 2లో

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# కూటమి పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప

## - కాగ్ అక్షింతలతోనైనా కళ్లు తెరవాలి
## - కాంగ్రెస్ నేత డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:కూటమి పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని, రుణాంధ్ర ప్రదేశ్ లా మారిందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైకాపా పాలనలో 60 నెలల్లో రూ.3 లక్షల 32 వేల కోట్లు అప్పు చేయగా, టిడిపి కూటమి పాలనలో ప్రస్తుతం 22 నెలల్లోనే రూ.3 లక్షల 56 వేల 655 కోట్లు అప్పు చేశారన్నారు. గత వైకాపా ప్రభుత్వం శక్తికి మించి అప్పులు చేసిందని విమర్శలు చేసిన సిఎం చంద్రబాబు, ప్రస్తుతం అంతకు మించి అప్పులు చేయడం గర్హనీయమని మండిపడ్డారు. కాగ్ అక్షింతలతోనైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరవాలని హితవు పలికారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# "జ్యూస్ మెలోడీ" షాపును ప్రారంభించిన చమర్తి




రాజంపేట(ప్రజా సీమ) పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో, చర్చికి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన "జ్యూస్ మెలోడీ" జ్యూస్ షాపును నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఘనంగా ప్రారంభించారు. షాపు యజమాని కీనేపల్లి హరీష్ కుమార్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన, రిబ్బన్ కత్తిరించి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ.. హరీష్ కుమార్ చేపట్టిన ఈ నూతన వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి లాభాలు గడించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో , ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, టీడీపీ టౌన్ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట రూరల్ అధ్యక్షుడు మేడికొండ రవి కుమార్ నాయుడు , మన్నూరు పీఏసీ చైర్మన్ ముళ్లగురు సుబ్రహ్మణ్యం నాయుడు , ,సీనియర్ నాయకులైన కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు , జవ్వాజి మోహన్ రావు మరియు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిస్మిల్లా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కొత్త ఆటో స్టాండ్ ప్రారంభం



పీలేరు(ప్రజా సీమ) : పీలేరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంవీఐ అధికారిణి విజయ్ కుమారి మరియు పీలేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి ముఖ్య అతిథిలుగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమం బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదే షావల్లి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంవీఐ అధికారిణి విజయ్ కుమారి మాట్లాడుతూ, బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. అలాగే యూనిఫామ్ ధరించడం, ఆర్‌సీ బుక్, ఇన్సూరెన్స్, లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి అన్ని పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు సీరియల్ నంబర్ స్టిక్కర్లను అందజేశారు.బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బోదే షావలి మాట్లాడుతూ, యూనియన్ సభ్యత్వాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆటో స్టాండ్ ఏర్పాటు కోసం సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, పురుషోత్తం రెడ్డి, వెంకీతో పాటు ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో

# రేణుక ఎల్లమ్మ తిరుణాలకు ఘనంగా ఏర్పాటు

## ఆలయ పూజారి, నరసింహారాజు



సిద్ధవటం (ప్రజా సీమ ) : మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ జగజ్జని రేణుక ఎల్లమాంబ తిరుణాల సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు ఈ సందర్భంగా ఆలయ పూజారి నరసింహారాజు బుధవారం మాట్లాడుతూ ఏప్రిల్, 30 నుండి, మే, 4 వరకు తిరునాళ్ల మహోత్సవం వైభవంగా జరుగుతుంది, 30న, తెల్లవారుజామున ధ్రుజారోహణ, అంకురార్పణ, మే 1 న ఉదయం అమ్మవారి ఊరేగింపు,2 వ తేదీ మధ్యాహ్నం వేదమంత్రాలు వచ్చే అమ్మవారి కళ్యాణం, సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఊరేగింపు, 3 న అమ్మవారికి బోనాలు, వృషభ రాజములచే బండ లాగులు పోటీలు 4 న అమ్మవారి ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు జరపడానికి గ్రామ పెద్దలు అన్ని ఏర్పాటు చేశారని తెలిపారు

# ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పి.ఆర్.సిని ప్రకటించాలి

## - టమోటా,మామిడి రైతులకు గిట్టుబాటు ధరకల్పించాలి - ఆంధ్రప్రదేశ్ రాజధానిగా తిరుపతిని ఏర్పాటు చేయాలి - ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న రాష్ట్ర మంత్రులు
## - కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ విమర్శలు






మదనపల్లె (ప్రజా సీమ) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పి.ఆర్.సిని వెంటనే ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ డిమాండ్ చేశారు.బుధవారం మదనపల్లె పట్టణం,ఆర్టీసీ బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు ఆరు లక్షల మంది ఉన్నారని,వీరికి 30 వేల కోట్ల రూపాయలు బకాయిలు రావాల్సి ఉందన్నారు.నెల రోజులలోపు ఉద్యోగస్తులకు బకాయిలు చెల్లించాలని కోరారు.గత 8 ఏళ్లుగా పి.ఆర్.సి వెయింటింగులో ఉందన్నారు.1958లో బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు,కాంగ్రెస్ ప్రభుత్వం పి.ఆర్.సిని మొట్టమొదటి సారిగా అమలు చేసిందని గుర్తు చేశారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పి.ఆర్.సి వేయాల్సి ఉండగా,ఎనిమిదేళ్లుగా పెండింగులో ఉందన్నారు.ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులకు తీరని నష్టం జరిగిందన్నారు.లక్షల కోట్ల రూపాయలు అమరావతిపై ఖర్చు చేస్తున్న సియం చంద్రబాబు నాయుడు,పి.ఆర్.సిని ప్రకటించడంలో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.6 మంది మంత్రులను వినోదయాత్రలకు సింగపూర్ దేశానికి పంపించారని,ప్రజాధనాన్ని వృధా చేశారని మండిపడ్డారు.కష్టపడి పనిచేస్తున్న ఉద్యోగస్తులకు పెన్షన్లు,వారికి రావాల్సిన ఇతర బెనిఫిట్స్ సకాలంలో ఇవ్వడం లేదన్నారు.ధరలు బాగా పెరిగిపోయాయని,అమరావతిని చంద్రావతి అని అందరూ అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.రాయలసీమలో తిరుపతి రాజధాని కావాలని కోరుకుంటున్నామని,అమరావతి ఫెయిల వుతుందని,తిరుపతి రాజధాని తప్పక అవుతుందని చింతామోహన్ స్పష్టం చేశారు.అమరావతి రైతులకు తాను సున్నితంగా తెలియజేస్తున్నానని,చంద్రబాబు మాటలను నమ్మొద్దన్నారు.స్వామి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఎప్పుడో 300 సంవత్సరాల క్రితమే తాళ్ళపాక గ్రంథాల్లో తిరుపతి రాజధాని గురించి ప్రస్తావించారని,అది నిజమవుతుందని చింతామోహన్ ధీమా వ్యక్తం చేశారు.మదనపల్లె ప్రాంతంలో టమోటా రైతులు,చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.టమోటా,మామిడి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్,మాల మహానాడు నాయకులు యమలా సుదర్శన్,కాంగ్రెస్ నాయకులు సమీఉల్లా,మీనా కుమారి,ముబారక్ ఖాన్,ఖాదర్ బాషా,మహబూబ్ ఫీర్,శరత్ కుమార్ రెడ్డి,రాజశేఖర్ నాయక్,మహమ్మద్ అలీ,ఆర్.నాగరాజ,పాలేటి,బి.నాగరాజ,ఈశ్వరమ్మ,గంగులప్ప,బయ్యా రెడ్డి,ఖాసిం వల్లి,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ మార్పు నిర్ణయం వివాదాస్పదం


## - అధికారులపై మండిపడ్డ గ్రామస్తులు
## - ఒకరికి లాభం... మరొకరికి నష్టం? మీసేవ తరలింపుపై విమర్శలు



పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: పుల్లంపేట మండలం కొత్తపేట గ్రామ పంచాయతీకి మంజూరైన "మీసేవ" కేంద్రాన్ని పుల్లంపేట పట్టణానికి తరలించిన నిర్ణయంపై గ్రామ ప్రజల ఆగ్రహం మరింత ఉధృతమైంది. ఈ అంశంపై గతంలో కూడా ఫిర్యాదులు, పత్రికా కథనాలు వెలువడినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం గ్రామస్తులంతా మరొకసారి తాసిల్దార్ గారికి ఫిర్యాదు చేశారు. గ్రామీణ ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని పట్టణానికి తరలించడం వల్ల కొత్తపేటతో పాటు దిగువపల్లి, వేల్పులవారిపల్లి, కోనయ్యగారిపల్లి, శ్రీరాములపేట, కొమ్మనవారిపల్లి, దండ్లోపల్లి, దలవాయిపల్లి, కేతరాజుపల్లి గ్రామాల ప్రజలు ప్రతి చిన్న సేవ కోసం పుల్లంపేటకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఆన్లైన్ అప్లికేషన్లు, ప్రింట్లు, రైతు సేవలు, ఆధార్, రేషన్, ఓటరు సేవలు వంటి ప్రాథమిక అవసరాల కోసం సమయం, డబ్బు, శ్రమ వృథా అవుతోందని వాపోయారు. గతంలో పత్రికల్లో వచ్చిన కథనాల ప్రకారం మీసేవ కేంద్రాల అనుమతులు, స్థానిక స్థాయిలో సమన్వయం లోపం వంటి అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. అయినప్పటికీ గ్రామీణ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నిర్ణయంపై గ్రామస్తులు ఘాటుగా స్పందిస్తూ,"ఒకరి కడుపు నింపడానికి ఇంకొకరి కడుపు కొట్టేలా వ్యవహరిస్తున్నారు. కొందరికి లాభం చేకూర్చేందుకు గ్రామీణ ప్రజలపై అన్యాయం చేస్తున్నారు" అని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడా ఒకచోట మంజూరైన మీసేవ కేంద్రాన్ని మరోచోటికి తరలించిన ఉదాహరణలు లేవని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.కావున, కొత్తపేట గ్రామ పంచాయతీలోనే మీసేవ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు. గ్రామీణ ప్రజలకు డిజిటల్ సేవలు అందుబాటులో ఉంచడం అధికారుల బాధ్యత అని వారు గుర్తుచేశారు.

# శ్రీ పటాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకండి

## - విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబుకి గ్రామస్తులు ఆహ్వానం



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,ఆరడిగుంట పంచాయతీ,చిన్నకొండ చారాలలో వెలసిన శ్రీ పటాలమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మే 1 నుండి 3వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విశ్రాంత డిఎస్పీ,తెలుగుదేశం సీనియర్ నేత,బీసీ నాయకులు కే.సుకుమార్ బాబుని చిన్నకొండ చారాల గ్రామస్తులు మునెప్ప,రెడ్డెప్ప,రామప్ప తదితరులు ఆహ్వానించారు.ఈ మేరకు బుధవారం ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ చిన్నకొండ చారాలలో శ్రీపటాలమ్మ ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారన్నారు.మన సంస్కృతి,సాంప్రదాయలకు ఆలయాలు నిదర్శనమన్నారు.నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందిస్తామన్నారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలకు మహర్దశ సంతరించుకుంటోందన్నారు.అదేవిధంగా పటాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తప్పక హాజరవుతానని ఆయన తెలిపారు.

# పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో లోపాలపై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు




పీలేరు(ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యాశాలలో భద్రతా మరియు పరిపాలన లోపాలు తీవ్రంగా ఉన్నాయని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులు నిర్ణీత సమయానికి హాజరు కావడం లేదని, అత్యవసర సమయంలో కూడా రోగులకు సరైన వైద్యం అందకుండా పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ సదుపాయాలు ఉన్నప్పటికీ, ప్రైవేట్ సెంటర్లకు రోగులను పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే పారిశుధ్య కార్మికులపై అన్యాయ వైఖరి కొనసాగుతోందని, తగిన సిబ్బంది లేకపోవడంతో ఉన్న కార్మికులపై అదనపు భారం మోపుతున్నారని చెప్పారు. సెలవులు ఇవ్వకపోవడం, మానసిక మరియు శారీరక ఒత్తిడికి గురిచేయడం జరుగుతోందని విమర్శించారు. భద్రతా వ్యవస్థలో నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రాంగణంలో పొట్ట పగలే బైకు చోరీలు జరుగుతున్నాయని, విధుల్లో నిర్లక్ష్య ఘటనలు జరిగినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై తక్షణమే దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

# కార్మిక తిరుగుబాటు తప్పదు

## - పాత చట్టాలు అమలు చేయాలి
## - ఏఐటియూసి మహాసభలను జయప్రదం చేయాలి



వేంపల్లె నేటి ప్రతినిధి ప్రజాసీమ: కార్మిక హక్కులు అణచి వేయాలని చూస్తే కార్మిక వర్గం తిరుగుబాటు తప్పదని ఏఐటియూసి జిల్లా కార్యదర్శి కె.కల్పన హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కులపై దాడులు పెరిగాయని, బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్ లను తీసుకు రావడంపై ఆమె తీవ్రంగా ఖండించారు. 8 గంటలు కాకుండా 12 గంటల పనిని అమలు చేసేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి ఈనెల 26 నుంచి 28 వరకు జరిగే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు శంఖారావం పూరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు శోభారాణి, రమీజా, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బపై అప్రమత్తం కావాలి

## డిప్యూటీ హెచ్.ఈ.ఓ మహమ్మద్ రఫీ హెచ్చరిక



వాయల్పాడు (ప్రజా సీమ): వేసవి కాలం ప్రారంభంతో పాటు ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ, వడగాలులపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ సూచించారు. వాయల్పాడు మండలం గండబోయనపల్లిలో నిర్వహించిన టీకాల కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ బహుద్దీన్ కూడా పాల్గొన్నారు. మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఎల్‌నీనో ప్రభావంతో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, జాగ్రత్తలు పాటించకపోతే వడదెబ్బకు గురై ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందన్నారు. మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు ఉపయోగించుకోవాలని, తరచూ నీరు తాగాలని చెప్పారు. వడదెబ్బ లక్షణాలుగా జ్వరం, తలనొప్పి, నీరసం, కళ్లుతిరగడం, వాంతులు, విరోచనాలు, చర్మం పొడిబారడం, నోరు ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధితుడిని వెంటనే చల్లటి, నీడ ప్రదేశానికి తరలించి, మెలకువలో ఉంటే ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే 108 అంబులెన్స్‌కు కాల్ చేసి సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. నల్లని బట్టలు కాకుండా వదులైన పత్తి బట్టలు ధరించాలని, ప్రయాణాల సమయంలో తాగునీరు వెంట తీసుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్.ఈ.ఓ మహమ్మద్ రఫీ, ఆరోగ్య పర్యవేక్షకులు బహుద్దీన్, ఏఎన్ఎమ్ రాణి అమృత, హెల్త్ అసిస్టెంట్ వలిసాబ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కరపత్రాలు పంపిణీ చేశారు.

# మహిళల జీవితాల్లో వెలుగులు వెలగాలి

## - వెలుగు సిబ్బంది మహిళలకు అండగా నిలవాలి,,
## - బాధ్యతకు ప్రతీకలు తెలుగింటి ఆడపడుచులు
## - వెలుగు సిబ్బందికి సెల్ ఫోన్లు పంపిణీ చేసిన చమర్తి జగన్మోహన్ రాజు
## - పారదర్శకత కోసమే మీ మొబైల్ ఫోన్ల పంపిణీ
## - సొంత చెల్లికి న్యాయం చేయలేని వారు రాష్ట్ర ప్రజలకి ఏంచేస్తారు,,

- రాజంపేట(ప్రజా సీమ) రాజంపేట నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బోయనపల్లి







'వెలుగు' కార్యాలయంలో గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చమర్తి జగన్మోహన్ రాజు సిబ్బందికి సెల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెలుగింటి ఆడపడుచులు బాధ్యతకు ప్రతీకలని, వారికి సరైన అవకాశం కల్పిస్తే అద్భుతంగా ఎదిగి చూపిస్తారని నమ్మకంతోనే ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోంది. వ్యవస్థలో పూర్తిస్థాయి పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ఈ సెల్ ఫోన్ల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. ఇది కేవలం ఫోన్లు ఇవ్వడం మాత్రమే కాదని, పేదల బ్రతుకులు మార్చే ఒక గొప్ప సంకల్పమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనే బలమైన సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని వెల్లడించారు. గత పాలకుల విధ్వంసకర పాలన వల్ల కోమాలోకి వెళ్ళిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చంద్రబాబు నాయకత్వం మళ్ళీ గాడిలో పెట్టి మెరుగుపరుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలనలోనూ, పేదలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేసే మొదటి సైనికులు వెలుగు సిబ్బందేనని జగన్మోహన్ రాజు వారి సేవలను కొనియాడారు. జగన్మోహన్ రాజు తన ప్రసంగంలో గత పాలకుల ఫ్యూడల్ విధానాలను తీవ్రంగా విమర్శించారు. గతంలో అమాయక ప్రజల నుంచి వేలిముద్రలు సేకరించి వారి భూములను లాక్కునే దుస్థితి ఉండేదని, అటువంటి అక్రమాలకు చెక్ పెడుతూ పాలనలో జవాబుదారీతనం తీసుకురావడానికే ఈ సాంకేతికతను వినియోగిస్తున్నామని చెప్పారు. సొంత చెల్లికి కూడా న్యాయం చేయలేని వారు రాష్ట్రం లోని అక్క చెల్లెమ్మలకు ఏం న్యాయం చేస్తారు అని తెలిపారు. మొబైల్ ఫోన్ల పంపిణీపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. మహిళల శక్తి సామర్థ్యాలపై నమ్మకంతో ప్రభుత్వం చేస్తున్న ఈ పెట్టుబడి గ్రామీణ అభివృద్ధికి బాటలు వేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చమర్తి జగన్మోహన్ రాజు తో పాటు ఏఎంసీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, టిడిపి మండలాధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, భానుగోపాల్ రాజు, నరసింహారెడ్డి,మన్నూరు పీఏసీ చైర్మన్ ముళ్ల గురు సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, వీరబల్లి మండల జనరల్ సెక్రటరీ సిబ్యాల రామాంజనేయులు, క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కళాధర్ , కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులతో పాటుగా ఏపీవో మరియు పెద్ద ఎత్తున వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర కార్ల దొంగ అరెస్ట్

## - రూ.20 లక్షల విలువైన మూడుకార్లు స్వాధీనం
## - వివరాలు వెల్లడించిన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లె (ప్రజా సీమ) : అంతర్రాష్ట్ర కార్లు దొంగను బుధవారం ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 20 లక్షల విలువైన మూడు కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితున్ని అరెస్ట్ చూపి,వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం చింతామణికి చెందిన దేవరాజ్ కుమార్ చెడు వ్యసనాలకు,ఆన్ లైన్ బెట్టింగులకు,క్రికెట్ బెట్టింగులకు బానిసగా మారి సులభంగా డబ్బును సంపాదించేందుకు అలవాటు పడ్డాడన్నారు. దీంతో కార్లను దొంగతనాలు చేసి,వాటిని పక్క రాష్ట్రాలలో కుదువ పెట్టి డబ్బులు తెచ్చుకునేవాడన్నారు. ఈ క్రమంలో మదనపల్లె పట్టణంలో మూడు కార్లు అపహరించాడన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారన్నారు. మదనపల్లె బెంగళూరు రోడ్డు,నక్కలదిన్నె ఆర్చి వద్ద అనుమానాస్పదంగా కారులో వెళుతున్న దేవరాజ్ కుమార్ ను పట్టుకుని విచారించగా దొంగలించిన కార్లు చూపించాడన్నారు. రూ. 6 లక్షల విలువైన ఇన్నోవా,రూ. 3లక్షల విలువైన మహేంద్ర,రూ. 11 లక్షల విలువైన ఇన్నోవా ఫార్చునర్ ను నిందితుడు నుంచి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తమ వాహనాలను సురక్షితంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. వాహనాలకు జిపిఆర్ఎస్ అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని,కఠినమైన లాకులు అమర్చుకోవాలని తెలిపారు. అంతేకాకుండా తమ ప్రాంతంలో వీలైనంత వరకూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తమ వాహనాలు అపహరణకు గురైనప్పుడు మిన్నుకుండి



పోకుండా,వెంటనే మీ పరిధిలోని పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించాలన్నారు. ముఖ్యంగా యువత చెడుమార్గంలో పయనించకుండా సన్మార్గంలో నడవాలన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్,ఐపీఎల్ బెట్టింగులకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ఒక్కసారి వాటికి బానిసైతే జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో దొంగతనాలకు,దోపిడీలకు పాల్పడడం జరుగుతోందన్నారు. యువత కష్టపడే మనస్తత్వాన్ని అలవర్చుకుని,మంచి చదువులు చదివి ఉద్యోగాలు చేసుకోవాలని సూచించారు. జీవితాలను నాశనం చేసే బెట్టింగ్,ఆన్ లైన్ యాప్ లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించిన వన్ టౌన్ సీఐ రాజారెడ్డి,ఎస్ఐలు రహీముల్లా,చంద్రశేఖర్ హెడ్ కానిస్టేబుల్స్ సతీష్ కుమార్, చంద్రరాజు,పీసిలు రామ్మూర్తి నాయక్,మురళికృష్ణలను ఎస్పీ అభినందించి రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ వెంకటాద్రి,డిఎస్పి పావని,పలువురు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# జలధార--జలహారతి పనులు వేగవంతం చేయాలి

## ప్రత్యేక అధికారి నారాయణరెడ్డి







కలకడ (ప్రజా సీమ) : పీలేరు నియోజకవర్గంలో జరుగుతున్న జలధార--జలహారతి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలకడ మండలంలో పర్యటించిన ఆయన, ముందుగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే నెలలో గుర్తించిన అన్ని పనులను పూర్తిచేయాలని స్పష్టం చేశారు.తదుపరి ఫీల్డ్ స్థాయిలో బాటవారిపల్లె పంచాయతీలోని చిన్నగుంట, పెద్దకుంటలను పరిశీలించిన ఆయన, గతంలో చేపట్టిన జలధార పనుల వల్ల కుంటల్లో నీరు సమృద్ధిగా నిల్వ ఉండటాన్ని గమనించారు. దీంతో పరిసర ప్రాంతాల్లో పచ్చని పంటలు, పశువుల కోసం నీటి లభ్యత మెరుగుపడిందని తెలిపారు.అలాగే కలకడ గ్రామపంచాయతీలోని అంకాలమ్మ చెరువును పరిశీలించి, ఈజీఎస్ ద్వారా చేపడుతున్న ఫీడర్ ఛానల్ పనులపై అధికారులకు సూచనలు చేశారు. పనులు నాణ్యతగా,సమయానికి పూర్తి అయ్యేలా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాను ప్రసాద్, మండల వాటర్ రిసోర్స్ ఆఫీసర్ మహేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రుచిత, సమరసింహారెడ్డి, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మిట్స్ వర్శిటీలో స్మార్ట్ చెక్ నిర్మాణం,అభివృద్ధిపై అతిథి ఉపన్యాసం

## - హాజరైన స్మార్ట్‌చెక్ సంస్థ సీఈఓ మడాల శ్రీనివాస్ తేజ






మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు స్కూల్ అఫ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో కార్పొరేట్ సేల్స్ లీడర్ నుండి వ్యాపారవేత్త వరకు : డిజిటల్ యుగంలో స్మార్ట్ చెక్ నిర్మాణం మరియు అభివృద్ధి అనే అంశంపై బుధవారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మార్ట్‌చెక్ సంస్థ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ శ్రీనివాస్ తేజ మడాల హైదరాబాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ అవగాహన,కస్టమర్ అవసరాలపై దృష్టి మరియు వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం వ్యాపార విజయానికి చాలా ముఖ్యమని తెలిపారు. డిజిటల్ యుగంలో వ్యాపార నిర్మాణం,ముఖ్యంగా సాఫ్ట్వేర్ మోడల్ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు స్మార్ట్ చెక్ అనే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను ఎలా ఆలోచన దశ నుంచి విజయవంతమైన సంస్థగా అభివృద్ధి చేశారో ఉదాహరణలతో వివరించారు. స్టార్టప్ ప్రారంభ దశలో ఎదురయ్యే సవాళ్లు,వాటిని అధిగమించే మార్గాలు,అలాగే నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా,కొత్త ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మార్చి పరిశ్రమలను అభివృద్ధి చేసే పారిశ్రామికవేత్తలుగా ఎదగడం అత్యంత అవసరమన్నారు. సృజనాత్మక ఆలోచనలు,ఆవిష్కరణాత్మక దృక్పథం,రిస్క్ తీసుకునే ధైర్యం మరియు సరైన ప్రణాళిక ద్వారా యువత దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించగలదని సూచించారు. ఒక ఆలోచనను విజయవంతమైన ఉత్పత్తి లేదా సేవగా మార్చే ప్రక్రియలో దృష్టి,వ్యూహం,పట్టుదల,పరిశ్రమలతో కోలాబరేషన్ వంటి అంశాలు అత్యంత ముఖ్యమని వివరించారు. అలాగే పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పథకాల ద్వారా స్టార్ట్-అప్‌లు,ఇన్నోవేషన్ ప్రాజెక్టులు మరియు యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఆర్థిక సహాయం,మెంటరింగ్ మరియు బిజినెస్ డెవలప్మెంట్ సపోర్ట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులలో ఉన్న ఆలోచనలను వాస్తవికతగా మార్చి కొత్త స్టార్ట్-అప్‌లుగా అభివృద్ధి చేయడమే భవిష్యత్తులో అత్యుత్తమ కెరీర్ అవకాశమని,ఈ ప్రయాణం సమాజ అభివృద్ధి మరియు దేశ పురోగతికి దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్-స్కూల్ అఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి,కో-ఆర్డినేటర్ డాక్టర్ జ్ఞానప్రసూన,బి. శ్రీకాంత్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చైతన్య సంస్థ వ్యవస్థాపకులు ఆనందన్ సేవలకు విశిష్ట గౌరవం

## - అవార్డుతో సత్కరించిన మైసూరు యుఆర్ఐ సంస్థ



మదనపల్లె (ప్రజా సీమ) : మైసూరు,కర్ణాటకలోని ఇంటర్నేషనల్ యూత్ హాస్టల్‌లో నిర్వహించిన యునైటెడ్ రిలిజియన్స్ ఇనిషియేటివ్ (యుఆర్ఐ) దక్షిణ భారత రాష్ట్రాల కోఆపరేటివ్ సర్కిల్స్ విస్తృత సమావేశంలో అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ కి ప్రత్యేక అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు. మతాంతర సౌహార్దం,శాంతి,న్యాయం మరియు సామాజిక సమగ్రత కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి యుఆర్ఐ దక్షిణ భారత నాయకత్వం ఈ సత్కారం అందజేసింది. ఈ సందర్భంగా పలువురు సామాజికవేత్తలు సంఘసంస్కర్తలు ఎంపీ ఆనందన్ సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో శాంతి నెలకొల్పడం కోసం యుఆర్ఐ 109 దేశాల్లో పని చేస్తున్నదని ఎంతోమంది సామాజికవేత్తలు సంఘసంస్కర్తలు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రపంచ శాంతి కోసం,కుల మతాలు ప్రామాణికం కాకూడదని ఎన్ని కులాలైనా,ఎన్ని మతాలైన అందరూ సమానమేనని ప్రతి మతము,మనిషిని మనిషిగా గౌరవించమని చెబుతుందని మానవసేవయే మాధవ సేవ అని చెప్తుందని కాబట్టి ప్రతి మతంలోని అంతరార్థాన్ని గ్రహించి మానవత్వాన్ని తట్టి లేపాలని,కుల,వర్గ,వర్ణ ప్రాంత వైకాల్యాలకు అతీతంగా జీవించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో దక్షిణ భారత రాష్ట్రాల నుండి వచ్చిన కోఆపరేటివ్ సర్కిల్స్ ప్రతినిధులు పాల్గొని మత సామరస్యాన్ని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సత్కారం అందుకున్న వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ఈ గౌరవం తనకే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో మత సామరస్యానికి కృషి చేస్తున్న అందరికీ దక్కిన గౌరవమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా శాంతి,న్యాయం మరియు మానవ విలువల పరిరక్షణ కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ కో ఆర్డినేటర్ వీ.యస్.రెడ్డీకి ఆసియా కో-ఆర్డినేటర్ డాక్టర్ అబ్రహం కారికమ్,కర్ణాటక స్టేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వర్ఘా,మత్తయి కుట్టిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శేషంరాజు తల్లి పార్థివదేహానికి నివాళులర్పించిన చమర్తి జగన్మోహన్ రాజు



పెనగలూరు (ప్రజా సీమ) : తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, పెనగలూరు మండలం కంబాలకుంట గ్రామానికి చెందిన రాఘువ శేషంరాజు (రెవిన్యూ ఇన్స్పెక్టర్) మాతృమూర్తి కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు వారి స్వగ్రామానికి చేరుకుని, మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# భక్తి శ్రద్ధలతో ఆలయ మండల పూజ

## - దుర్గమ్మకు విశేష పూజలు



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: స్థానిక సాయినగర్ లో వెలసిన శ్రీదుర్గమ్మ ఆలయ మండల పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం అర్చకుడు విష్ణు నేతృత్వంలో పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మండల పూజల్లో భాగంగా అర్చకుడు బ్రహ్మశ్రీ రాయిపెద్ది సుబ్బరామ శర్మ నేతృత్వంలో అభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవచనం, నవగ్రహ మండప ఆరాధన, చండి పారాయణం, చండీహోమం, గోమాత పూజ, మహామంగళ హారతి, మంత్రపుష్పం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తన కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేసిన : డిప్యూటీ ఈవో నాగయ్య

## రూ.30 వేల విలువైన సామగ్రి విద్యార్థులకు అందుబాటులోకి






పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం కొత్తపేటలోని జడ్‌పి హెచ్ఎస్ (గ్రాసూ) పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అందజేసిన రూ.30,000 విలువైన క్రీడా పరికరాలను ఈ రోజు అధికారికంగా ప్రారంభించారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (ఉఏ. జు.ా) నాగయ్య మండల విద్యా అధికారి (వీజూా) చక్రధర్ , నాగా తిరుమల రావు కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యాంశాలపైనే కాకుండా క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించుకోవడంలో క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. పాఠశాలకు అందించిన క్రీడా పరికరాల్లో క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్. ఫుట్బాల్ వ్యాయామ పరికరాలు తదితర ఆటలకు సంబంధించిన సామగ్రి ఉన్నట్లు తెలిపారు. ఈ పరికరాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయని, వారు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రభుత్వ సహకారంతో విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సైతం ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మంచి ప్రతిభ కనబరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి సాయిరాం. బాల శేఖర్. ఎం ఐ ఎస్ .శివ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతిని భద్రత పరిరక్షణలో రాజీ లేదు

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## ఒంటిమిట్ట సీఐగా పి. వెంకటేశ్వర్లు బాధ్యతలు



ఒంటిమిట్ట(ప్రజా సీమ) ఒంటిమిట్ట సర్కిల్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణలో రాజీలేదని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు. బుధవారం ఒంటిమిట్ట సీఐగా పి. వెంకటేశ్వర్లు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విధులు చేపడుతూ రిజిస్టర్లో సంతకం చేసి రిపోర్ట్ చేసుకున్నారు. ఒంటిమిట్ట సర్కిల్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కు పాదం మోపుతామని ఆయన పేర్కొన్నారు.

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# మదనపల్లెలో ఘనంగా కేంద్రీయ విద్యాలయం ఆరంభం

### - త్వరలో ఐదు ఎకరాల్లో శాశ్వత భవనాల నిర్మాణం
### - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి






మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభం కావడం గర్వకారణమని,దీని ద్వారా పట్టణ వాసుల ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.జాతీయస్థాయి విద్యాసంస్థ మదనపల్లిలో ఏర్పాటు కావడం ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందన్నారు. బుధవారం మదనపల్లి పట్టణంలోని వలసపల్లిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు బ్యాండ్ మేళంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు.అనంతరం ప్రిన్సిపాల్,అధ్యాపకులు పుష్పగుచ్చాలతో ఆత్మీయ ఆహ్వానం అందించారు.విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు.క్లాస్ వన్ గదిని ఒక విద్యార్థితో కలిసి ప్రారంభించి విద్యా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయం స్థాపన ఎంతో విశేషమన్నారు.అనేక అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి విద్యాలయం ప్రారంభం కావడం శుభపరిణామమని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటి మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని,వారి మార్గదర్శకత్వంలో కేంద్రీయ విద్యాలయం స్థాపన త్వరితగతిన సాధ్యమైందన్నారు.మంజూరైన ఈ విద్యాసంస్థ ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రారంభం కావడానికి ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ జరిపిందని చెప్పారు.ఈ విద్యాలయం ద్వారా నాణ్యమైన,ఆధునిక విద్య అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందన్నారు.ప్రభుత్వం విద్యాలయం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని,త్వరలోనే శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు చేపడతామని చెప్పారు.ఆధునిక తరగతి గదులు,ల్యాబొరేటరీలు,క్రీడా మైదానం వంటి అన్ని సౌకర్యాలతో విద్యాలయాన్ని అభివృద్ధి చేయడంపై జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే కొత్త భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ఈ విద్యాలయం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు,ఇతర వృత్తులలో పనిచేసే కుటుంబాలు,ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మెరుగైన విద్య అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఇప్పటికే అడ్మిషన్ పొందిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసి,విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కలిసి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యాలయం స్థాపనలో జిల్లా కలెక్టర్ అందించిన సహకారం అమూల్యమని తెలిపారు.ఆయన చొరవతో ప్రభుత్వ అనుమతులు త్వరితగతిన లభించాయని,భవన నిర్మాణానికి స్థల కేటాయింపు కూడా సాధ్యమైందని పేర్కొన్నారు.అడ్మిషన్ ప్రక్రియను కలెక్టర్ నియమించిన కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు.విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ అనురాధ,డిప్యూటీ డిఇఓ లోకేశ్వర్ రెడ్డి,విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,కాంట్రాక్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా తయారు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి

### - శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ, (ప్రజా సీమ): ఆంధ్ర రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా తయారు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని, కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు పోటీ పడుతున్నాయని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మదర్ తెరిసా మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల, గుడారిగుంట నందు బుధవారం కోరమండల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆర్థిక సహకారంతో నిర్మించిన ఆదనపు తరగతి గదులను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కోరమండల్ సీనియర్ యూనిటీ హెడ్ జె. జగన్నాథం, సీనియర్ జనరల్ మేనేజర్ పి. పద్మనాభం లతో కలిసి వనమాడి కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కృషి చేయడం జరుగుతుందని, విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మదర్ తెరిసా మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందని, నేడు మరల కూటమి ప్రభుత్వ హయాంలో కోరమండల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సహకారంతో అదనపు తరగతు గదులు నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. కోరమండల్ సీనియర్ యూనిటీ హెడ్ జె. జగన్నాథం మాట్లాడుతూ శాసనసభ్యులు వనమాడి కొండబాబు సహకారంతో సుమారు 86 లక్షలతో పాఠశాలలో అదనపు అదనపు గదులను ఏర్పాటు చేయడం జరిగిందని, 2027-28 బడ్జెట్లో పాఠశాలలో ఆధునిక టాయిలెట్స్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్యేయో కె.వి సత్యనారాయణ, ఎం ఈ ఓ టీజీ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు ఎస్. వి.ఎల్ రాజు, స్థానిక నాయకులు నూరుకుర్తి మోహన్, బోనెపల్లి శ్రీనివాస్, అడబాల సత్యనారాయణ, వాసంశెట్టి చిట్టప్ప, కట్టా సూర్యనారాయణ, తంగేళ్ల రాముడు తదితరులు పాల్గొన్నారు.


# 29 వ రోజు కొనసాగిన జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహారదీక్ష

### - కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం దిగి రావాలి

కాకినాడ, ఏప్రిల్ 22; కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మరియు రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద మార్చి 25 న ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 29వ రోజైన బుధవారం కూడా నిర్వహించారు. సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిజిహెచ్ లో గత 20 సంవత్సరాలు గా ఎన్నడూ లేనివిధంగా శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం వచ్చాక సెక్యూరిటీ గార్డ్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2025 జూన్ 1 న ప్రారంభమైన సెక్యూరిటీ కాంట్రాక్ట్ నేటికీ జీతం గురించి కార్మికులతో ఫైనల్ చేయలేదన్నారు. గత చాలా కాలంగా అమలవుతున్న క్యాజువల్ లీవులు రద్దు చేయడం కార్మిక చట్టాలను కాలరాయడమేనని విమర్శించారు.సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ఒక్కో సెక్యూరిటీ గార్డ్ నెల జీతం లో సుమారు 2300/-రు కోల్పోతున్నారని తెలిపారు. అదేవిధంగా కార్మికులు పే స్లిప్ అడిగినా ఇవ్వడం లేదన్నారు. ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి నేటికీ ఫిబ్రవరి నెల జీతం జమ చేయలేదన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం అయ్యే వరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన సాగుతుందన్నారు.

# సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) 2005 ఒక శక్తివంతమైన చట్టం

### -జై ఆంధ్ర (జై భారత్) సమాచార హక్కు సంఘం నూతన జాతీయ సహాయ కార్యదర్శి డాక్టర్ శ్రీ ' గుత్తికొండ కొండలరావు





కాకినాడ, (ప్రజా సీమ):ఏప్రిల్ 22 విజయ వాడ ---జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శివ మాట్లాడుతూ జాతీయ సహాయ కార్యదర్శిగా శ్రీ గుత్తికొండ కొండలరావు పదవీ బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు . రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి ఎస్ మల్లీశ్వరి నియామక పత్రం మరియు ఐడి కార్డ్ అందజేశారని తెలిపారు .ఆయనను సన్మానించి అసోసియేషన్ లోకి తీసుకున్నారని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేతుల మీద తీసుకోవడం పట్ల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి. హెచ్.సుమిత్రానందన్ మరియు స్టేట్ బోర్డు మెంబర్ తమరాపు సత్యనారాయణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చావలి లక్ష్మి మరియు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అడపా మాధవి కమిటీ సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ టీ ప్రియాంక మరియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు అని శివ తెలిపారు.

# తుని మండలం లోవ కొత్తూరు గ్రామ సచివాలయం, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



కాకినాడ, (ప్రజా సీమ) :జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బుధవారం తుని మండలం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా లోవ కొత్తూరు గ్రామ సచివాలయం, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. లోవ కొత్తూరు గ్రామ సచివాలయాని హాజరు రిజిస్టర్, సచివాలయ ఇతర పరిసరాలను పరిశీలించారు. సచివాలయం కార్యదర్శితో మాట్లాడి గ్రామంలో రోజువారి జరిగే పారిశుధ్య కార్యకలాపాలు, హౌసింగ్, రీ సర్వే, తాగు నీరు లబ్యత, ఉద్యాన, అంతర పంటల సాగు విస్తీర్ణం, కేపీఐ ఇండికేటర్స్ లోని అంశాలు వంటి వివరాలు ఆరా తీశారు. అనంతరం రామాలయం దగ్గర ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీచర్ అందుబాటులో లేకపోవడం, అంగన్వాడీ కేంద్రంలోని వంట గది, స్టోర్ రూమ్ పరిసరాలు శుభ్రంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో సక్రమంగా అమలైయ్యేలా సచివాలయం సిబ్బంది కృషి చేయాలన్నారు. రోజు గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్యం, ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తల సేకరణ పటిష్టంగా చేపట్టాలన్నారు. గ్రామస్థాయిలో మాతృ మరణాలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పౌష్టికాహారం అందించాలని సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి ప్రీ స్కూల్ ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం గుడ్లు వంటి సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని విటిని సక్రమంగా వినియోగించేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ది కాకినాడ రోటరీ బరియల్ గ్రౌండ్

### డెవలప్మెంట్ అండ్ మెయింటెనెన్స్ ట్రస్ట్ సేవలు అభినందనియం



కాకినాడ, (ప్రజా సీమ):కాకినాడ నగరంలోని ఆర్ టి సి బస్ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న “విజ్జపురెడ్డి వారి లయస్థానం”ను అభివృద్ధి చేస్తూ, “ది కాకినాడ రోటరీ బరియల్ గ్రౌండ్ డెవలప్మెంట్ అండ్ మెయింటెనెన్స్ ట్రస్ట్” ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. రోటరీ క్లబ్‌ల సమిష్టి కృషితో ఈ స్థలాన్ని పరిశుభ్రమైన, ప్రశాంతమైన వాతావరణంగా తీర్చిదిద్దుతూ, నిరంతర మరమ్మతులు, నిర్వహణతో పాటు పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా, అనాథ మరియు నిరుపేద మృతదేహాలకు గౌరవప్రదంగా ఉచిత అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ఈ ట్రస్ట్ సమాజానికి విలువైన సేవలు అందిస్తోంది. ట్రస్ట్ చైర్మన్ శ్రీ లక్కరాజు సత్యనారాయణ (టిక్కు) పిలుపు మేరకు, ట్రస్ట్ డైరెక్టర్ రోటేరియన్ డా. రామకృష్ణ మరియు డా. ఫణి రమణ భూషణ్ ఆధ్వర్యంలో, ప్రముఖ దాత కోలా చంద్రశేఖర్ తమ తండ్రి స్వర్గీయ కోటి లింగం స్మారకార్థం ప్రతి సంవత్సరం ?50,000/- విరాళం అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ హామీకి తొలి విడతగా, డా. రామకృష్ణ మరియు డా. ఫణి రమణ భూషణ్ సమక్షంలో ?50,000/- చెక్కును ట్రస్ట్‌కు అందజేశారు.ఇటీవల మరణించిన తమ తండ్రి జ్ఞాపకార్థంగా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయం అని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ పుణ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగేందుకు ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# సినిమా న్యూస్





## అదుపు తప్పిన థై స్లిట్ సొగసు.. వీళ్లకు డ్రెస్సింగ్ సెన్స్ నేర్పించేది ఎవరు?-

సినిమా ప్రమోషన్స్ అంటే కేవలం ముచ్చట్లు మాత్రమే కాదు.. తారల ఫ్యాషన్ మెరుపులు బోనస్ ట్రీట్ కూడా ఉంటుందనడానికి ఇదో చక్కని ఉదాహరణ. తాజాగా -పతి పత్ని ఔర్ వో 2- చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా సారా అలీ ఖాన్, వామికా గబ్బి, రకుల్ ప్రీత్ సింగ్ ముగ్గురూ కలిసి సందడి చేశారు. అయితే ఈ వేడుకలో సారా అలీ ఖాన్ - వామికా గబ్బి ధరించిన బోలిల్డ్ థై స్లిట్ డ్రెస్సులు అందరి దృష్టిని ఆకర్షించాయి. వీరిద్దరి గ్లామర్ డోస్ ముందు సీనియర్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ కొంత వెలవెలబోయిందనే వ్యాఖ్యలు నెట్టింట వినిపిస్తున్నాయి. ముఖ్యంగా థై స్లిట్ లుక్‌లో సారా, వామికా పోటీ పడటంతో నెటిజన్ల మైండ్ బ్లాక్ అవుతోంది. ఈ ప్రమోషనల్ ఈవెంట్ కోసం సారా అలీ ఖాన్ ఫ్యూచరిస్టిక్ స్నేక్ స్కిన్ డిజైన్‌తో కూడిన సిల్వర్ మెటాలిక్ అవుట్‌ఫిట్‌ను ఎంచుకుంది. హై థై స్లిట్ డ్రెస్ సారాకు అత్యంత స్పెషల్ వైబ్ ని తీసుకొచ్చింది. సాధారణంగా క్లాసీగా కనిపించే సారా ఒక్కసారిగా ఈ రేంజులో రిస్కీ ఫ్యాషన్‌ను ఎంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వామికా గబ్బి కూడా ఏమాత్రం తగ్గకుండా బ్లాక్ అండ్ వైట్ లెపార్డ్ ప్రింట్ వన్-షోల్డర్ డ్రెస్సులో మెరిసింది. ఆ ఇద్దరు భామల హై స్లిట్ షో‌ని మరింత గ్లామరైజ్ చేసిందనే చెప్పాలి. అయితే ఈ ముగ్గురు భామల ఫ్యాషన్ ఎంపికలపై సోషల్ మీడియాలో.. ముఖ్యంగా -రెడిట్-లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్యాషన్ ప్రయోగాలు బావున్నా..ఈ అవుట్‌ఫిట్స్ మరీ చౌకగా అవుట్ డేటెడ్ స్టైల్‌లో ఉన్నాయని కొందరు నెటిజన్లు పెదవి విరిచేస్తున్నారు. --వీరికి డ్రెస్సింగ్ సెన్స్ నేర్పించేది ఎవరు?- అంటూ కొందరు ఎద్దేవా చేస్తుంటే.. సినిమా ప్రమోషన్ కంటే డ్రెస్సుల గురించే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారని.. ఇది చిత్ర యూనిట్‌కు ప్రతికూలంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా రకుల్ ప్రీత్ సింగ్ ధరించిన భారీ లెపార్డ్ ప్రింట్ అవుట్‌ఫిట్ తన బాడీ ఫ్రేమ్‌కు ఏమాత్రం నప్పలేదని విమర్శలు వస్తున్నాయి. గోల్డ్ టోన్ క్రాప్ టాప్ .. భారీ బెలూన్ స్లీవ్స్ ఈ సీనియర్ బ్యూటీ లుక్‌ను దెబ్బతీశాయని ఫ్యాషన్ ప్రియులు భావిస్తున్నారు. ఇక సారా అలీ ఖాన్ తన సహజమైన -రాయల్- లుక్‌ను పక్కన పెట్టి ఇలాంటి మెటాలిక్ షేడ్స్‌లోకి మారడం అభిమానులకు అస్సలు నచ్చలేదు. ఈ డ్రెస్సులన్నీ చూస్తుంటే -కరోల్ బాగ్- మార్కెట్ వైబ్స్ వస్తున్నాయంటూ ఘాటుగా కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి -పతి పత్ని ఔర్ వో 2- ప్రమోషన్స్‌లో ఈ ముగ్గురు భామలు తమ గ్లామర్‌తో హీట్ పెంచాలని చూసినా.. అది కాస్తా ఫ్యాషన్ డిజాస్టర్‌గా మారిందని నెటిజన్లు తీర్పునిస్తున్నారు. నటీమణులు తమ స్టైలిస్టులను ఎంచుకోవడంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. లేకపోతే గ్లామర్ కాస్తా గాడి తప్పే ప్రమాదం ఉందని ఈ ఘటన నిరూపిస్తోంది. అందం ఉన్నా.. సరైన ఫ్యాషన్ ఎంపిక లేకపోతే అది ఎంతటి స్టార్ హీరోయిన్‌కైనా ఇబ్బందికరంగా మారుతుందనడానికి ఈ ఈవెంట్ ఒక ఉదాహరణ అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## పెళ్లి వార్తలపై వెల్లువెత్తిన ఊహాగానాలు!



ప్రముఖ బుల్లితెర నటి జెన్నిఫర్ వింగెట్ అద్భుతమైన నటనతోనే కాదు. వ్యక్తిగత జీవితంతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుంది. తాజాగా ఆమె మళ్లీ పెళ్లి చేసుకోబోతున్నారనే వార్త నెట్టింట హల్చల్ చేస్తోంది. ఆమె సోషల్ మీడియా పోస్ట్‌పై వచ్చిన ఓ ఆసక్తికరమైన కామెంట్ తో ఈ చర్చ మొదలైంది. ఈ కామెంట్ చూసిన అభిమానులు, జెన్నిఫర్ త్వరలోనే జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.విషయంలోకి వెళ్తే జెన్నిఫర్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని అందమైన ఫోటోలను పంచుకుంది. ఆ ఫోటోలపై ఆమె సన్నిహితులు , స్నేహితులు చేసిన ఓ కామెంట్ అందరి దృష్టిని ఆకర్షించింది. అందులో పెళ్లికి సంబంధించిన ప్రస్తావన ఉండటంతో అది వైరల్‌గా మారింది. జెన్నిఫర్ కూడా ఆ కామెంట్‌కు స్పందించిన తీరు పుకార్లకు మరింత బలాన్ని చేకూర్చింది. దీంతో ఆమె అభిమానులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలపడం మొదలుపెట్టారు. జెన్నిఫర్ వింగెట్ గతంలో నటుడు కరణ్ సింగ్ గ్రోవర్‌ను వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే కొన్ని కారణాల వల్ల వీరిద్దరూ విడిపోయారు. ఆ తర్వాత జెన్నిపర్ కెరీర్‌పైనే పూర్తి దృష్టి సారించింది. -బేహద్-, -బేపన్నా- వంటి సీరియల్స్‌తో స్టార్ హోదాను దక్కించుకుంది. వ్యక్తిగత జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనా? ఎక్కడా వెనకడుగు వేయకుండా నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఆమె మళ్ళీ ఆమెపై వివాహ వార్తలు తెరపైకి రావడం ఆసక్తికరంగా మారింది. ఈ ప్రచారంపై జెన్నిఫర్ వింగెట్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సెలబ్రిటీల విషయంలో చిన్న చిన్న కామెంట్స్ , ఫోటోలు పెద్ద ఎత్తున చర్చలకు దారితీయడం సహజమే. కొన్నిసార్లు అవి స్నేహితుల మధ్య జరిగే సరదా సంభాషణలు కూడా అవుతాయి. అయినప్పటికీ జెన్నిఫర్ వంటి పాపులర్ స్టార్ మళ్ళీ పెళ్లి చేసుకోబోతుందనే వార్త ఆమె ఫాలోవర్లలో ఒక రకమైన ఉత్సాహాన్ని నింపింది. ఆమెకు కాబోయే వరుడు ఎవరై ఉంటారనే దానిపై రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి సంబంధించి ప్రస్తుతానికి సస్పెన్స్‌గానే ఉంది. జెన్నిపర్ స్వయంగా స్పందిస్తే తప్ప ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు. ఏదేమైనా? జెన్నిఫర్ జీవితంలో ఏ నిర్ణయం తీసుకున్నా? ఆమె సంతోషంగా ఉండాలని అభిమానులు కోరుకుంటున్నారు. కెరీర్ పరంగా శిఖరాగ్రాన ఉన్న ఆమె వ్యక్తిగత జీవితంలోనూ అంతే సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీస్తున్నారు.

## రాజా శివాజీతో జెనీలియా కుమారుడి డెబ్యూ!



తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్న 'హాసిని' జెనీలియా తన తనయుడిని వెండితెరకు పరిచయం చేస్తోంది. జెనీలియా-రితేష్ దేశ్‌ముఖ్ దంపతుల చిన్న కుమారుడు రాహిల్ దేశ్‌ముఖ్ 'రాజా శివాజీ' సినిమాతో నటుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథతో తెరకెక్కుతున్న ఈ చారిత్రాత్మక చిత్రంలో రాహిల్ 'బాల శివాజీ'గా కనిపిస్తుండటం విశేషం. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో రాహిల్ పలికించిన హావభావాలు, డైలాగులు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ తన కలల ప్రాజెక్ట్‌గా 'రాజా శివాజీ' చిత్రాన్ని రూపొందించారు. ఈ సినిమాకు ఆయనే స్వయంగా దర్శకత్వం వహించడం విశేషం. తన కుమారుడు రాహిల్‌ను ఒక పవర్‌ఫుల్ చారిత్రాత్మక పాత్ర ద్వారా ఇండస్ట్రీకి పరిచయం చేయాలని రితేష్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా స్టార్ కిడ్స్ లవర్ బాయ్ ఇమేజ్‌తో ఎంట్రీ ఇస్తుంటారు, కానీ రాహిల్ మాత్రం చిన్న వయసులోనే ఒక గొప్ప వీరుడి పాత్రను ఎంచుకుని అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. ముంబైలో అట్టహాసంగా జరిగిన ట్రైలర్ లాంచ్ వేడుకలో రాహిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ట్రైలర్ ఆరంభంలోనే 'స్వరాజ్యం' గురించి రాహిల్ చెప్పే డైలాగులు రోమాంచితంగా ఉన్నాయి. చిన్ననాటి శివాజీ మహారాజ్ పరాక్రమాన్ని, ఆ పదునైన ఆలోచనలను తన నటనతో రాహిల్ ప్రతిబింబించాడు. కేవలం పదేళ్ల వయసులోనే ఇంతటి ఇంటెన్సిటీతో నటించడం చూస్తుంటే, తండ్రికి తగ్గ తనయుడిగా రాహిల్ పేరు తెచ్చుకోవడం ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సినిమాకు మరో విశేషం ఏమిటంటే.. ఇందులో దేశ్‌ముఖ్ ఫ్యామిలీ అంతా భాగమైంది. జెనీలియా స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తూనే, ఒక కీలక పాత్రలో నటించింది. రితేష్ హీరోగా, దర్శకుడిగా బాధ్యతలు చేపట్టగా, వారి చిన్న కుమారుడు రాహిల్ బాల శివాజీగా వెండితెరపై మెరవబోతున్నాడు. ఇక మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గాథను ఇంత ప్రామాణికంగా, ఒక కుటుంబం అంతా కలిసి నిర్మించడం పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి 'రాజా శివాజీ' ట్రైలర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. యాక్షన్ సన్నివేశాలు, ఎమోషన్స్, మరియు రాహిల్ ఎంట్రీ ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవనున్నాయి. మే 1న ఈ చారిత్రాత్మక దృశ్యకావ్యం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఛత్రపతి శివాజీగా రితేష్ గర్జన, బాల శివాజీగా రాహిల్ ముచ్చటైన నటన చూడాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. జెనీలియా తనయుడి సినీ ప్రయాణం ఈ గ్రాండ్ సక్సెస్‌తో మొదలవ్వాలని మనమూ కోరుకుందాం.

## 25 ఏళ్ల తర్వాతే పూర్తి చేసిన రహస్యం!



భారతీయ చలనచిత్ర రంగంలో అప్రతిహతమైన స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న సూపర్ స్టార్ రజనీకాంత్ జీవితంలో ఆధ్యాత్మికతకు ప్రత్యేక స్థానముంది. వెండితెరపై రజనీ విన్యాసాలు కోట్లాది మందిని అలరిస్తే, తెర వెనుక ఆయన గడిపే ప్రశాంత జీవితం ఎందరికో ఆశ్చర్యం కలిగిస్తుంది. తాజాగా రజనీకాంత్ జీవితాన్ని మలుపు తిప్పిన ఓ పుస్తకం గురించి ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. అదే -ఆటోబయోగ్రఫీ ఆఫ్ ఏ యోగి-. ఈ పుస్తకాన్ని కొన్న పాతికేళ్ల తర్వాత చదవడం విశేషం. రజనీకాంత్‌కు పుస్తకాలు చదవడం అనే అలవాటు ఒక రోజులో వచ్చింది కాదు. రామకృష్ణ ఆశ్రమం ప్రభావంతో ఆయనకు పఠనం పట్ల ఆసక్తి పెరిగింది. కెరీర్ ప్రారంభంలో మానసిక ప్రశాంతత కోసం వెతుకుతున్న సమయంలో ఆశ్రమ వాతావరణం , అక్కడి ఆధ్యాత్మిక గ్రంథాలు రజనీను ఎంతగానో ప్రభావి తం చేశాయి. అప్పటి నుండి రజనీకాంత్ స్క్రిప్ట్‌లకే పరిమితం కాకుండా, లోతైన జీవన సత్యాలను బోధించే పుస్తకాలను చదవడం అలవాటుగా మార్చుకున్నారు. అయితే పరమహంస యోగానంద రాసిన -ఆటోబయోగ్రఫీ ఆఫ్ ఏ యోగి- పుస్తకాన్ని ఆయన 25 ఏళ్ల క్రితమే కొనుగోలు చేశారు. చిత్రమైన విషయం ఏమిటంటే? ఆ పుస్తకం ఆయన దగ్గరే ఉన్నా దానిని పూర్తిగా చదవడానికి మాత్రం పావు శతాబ్దం సమయం పట్టింది. పుస్తకాలు చదవడం అంటే పేజీలు తిప్పడం కాదు. ఆ సమాచారాన్ని స్వీకరించే సరైన సమయం రావాలని రజనీకాంత్ నమ్ముతారు. బహుశా ఆయనలోని ఆధ్యాత్మిక పరిణితి ఆ పుస్తకంలోని సత్యాలను అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవడానికి 25 ఏళ్ల కాలం అవసరమైందేమో. ఈ పుస్తకం చదివిన తర్వాతే రజనీకాంత్ లో ఎన్నో మార్పులొచ్చాయన్నారు. అందులోని బాబాజీ గురించిన విశేషాలు ఆయనను ఎంతగానో ఆకర్షించాయి. రజనీకాంత్ -బాబా- సినిమాకు కూడా ఈ పుస్తకమే ప్రధాన ప్రేరణ అని పలు సందర్భాల్లో వెల్లడించారు. ఒక పుస్తకం ఒక మనిషి ఆలోచనా దృక్పథాన్ని ఎలా మార్చగలదో చెప్పడానికి రజనీకాంత్ ప్రయాణమే మంచి ఉదాహరణ. వేల కోట్ల సామ్రాజ్యం, అంతులేని కీర్తి ఉన్నప్పటికీ, ఆయన వెతుకుతున్న శాంతి ఆ పుస్తకంలోని అక్షరాల్లోనే దొరికిందని ఆయన నమ్ముతారు. రజనీకాంత్ వంటి అగ్ర కథానాయకుడు ఇలాంటి విషయాలను పంచుకోవడం వల్ల సమాజంలో ముఖ్యంగా యువతలో పుస్తక పఠనం పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుంది. భౌతిక విజయాలే జీవితం కాదని, అంతర్గత ప్రయాణం కూడా ముఖ్యమని రజనీకాంత్ ప్రవర్తన ద్వారా నిరూపిస్తున్నారు.

# ఆరోగ్యం





## బెల్లం,పచ్చి పసుపుతో శరీరంలో కొత్త శక్తి..ఈ విషయం తెలిస్తే అస్సలు ఆగరు

మిగతా సీజన్ లతో పోలిస్తే చలికాలంలో ఎక్కువ వ్యాధులు వచ్చే అవకాశముంటది కాబట్టి ఈ సీజన్ లో ఆరోగ్యం గురించి ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఈ సీజన్ లో వచ్చే అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. శీతాకాలంలో సూపర్ ఫుడ్ గా పరిగణించేవాటిలో పచ్చి పసుపు, బెల్లం కూడా ఉ ంటాయి. ఉదయాన్నే పచ్చి పసుపు, బెల్లం తింటే మన శరీరానికి బోలెడు ప్రయోజనాలు లభిస్తాయి. ఈ రెండు కలిపి శరీరాన్ని వెచ్చగా ఉంచడంతోపాటు లోపలి నుంచి పోషణను అందిస్తాయి.

ఎలా తినాలి పచ్చి పసుపు, బెల్లం ఆహారంలో చేర్చుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. పచ్చి పసుపు,బెల్లం రెండింటిని కలిపి టీ తయారు చేసుకోవచ్చు, పెరుగుతో తినవచ్చు. ఈ రెండింటిని నీళ్లలో వేసి మరిగించి కూడా తాగవచ్చు.

తినడం వల్ల వచ్చే ప్రయోజనాలివే రక్తం శుద్ధి రక్తాన్ని శుద్ధి చేయడంలో బెల్లం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్ ని తొలగించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. పచ్చి పసుపు రక్తం సన్నబడటానికి కూడా సహాయపడుతుంది..ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక వ్యవస్థబలోపేతం పచ్చి పసుపులో ఉండే కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ఇది జలుబు, దగ్గు, ఫ్లూ మొదలైన వ్యాధులతో పోరాడటంలో సహాయపడుతుంది. బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి,ఇది శరీరాన్ని వ్యాధుల నుండి కాపాడుతుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యం పచ్చి పసుపు, బెల్లం రెండూ జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. పచ్చి పసుపు జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది, ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. బెల్లం జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

## కనుమ స్పెషల్ నాటుకోడి పులుసు..

**కనుమ రోజు చాలా మంది విందు భోజనం చేస్తుంటారు. మాంసాహారంతో ఇంటికి వచ్చిన అతిథులను విందు ఇస్తారు. కనుమ రోజు చేసుకునే వంటల్లో ముఖ్యంగా నాన్ వెజ్ వంటలు ప్రత్యేకం. అందులో ముఖ్యమైనది నాటుకోడి పులుసు. కనుమ రోజున నాటుకోడి పుసును చేసుకొని తింటే ఆ రుచి అద్భుతంగా ఉంటుంది. అలాగే ఆరోగ్యానికి కూడా ఈ నాటుకోడి పులుసు చాలా మంచిది. ఇంతకీ ఈ నాటుకోడి పులుసు ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? కనుమ స్పెషల్‌గా దీనిని ఎలా చేసుకోవాలి అనేది ఈ స్టోరీలో చెప్పాము. పూర్తిగా చదవండి.**






నాటుకోడి పులుసు కావాల్సిన పదార్థాలు: నాటుకోడి – 1 కిలో మిరియాల పొడి – 1 టేబుల్ స్పూన్ కారం పొడి – 1 టేబుల్ స్పూన్ కొత్తిమీర తాలూకు – 1 టేబుల్ స్పూన్ కరివేపాకు – కొద్దిగా ఉల్లిపాయ – 2 తోటకూర – కొద్దిగా పసుపు – 1/2 టీస్పూన్ అల్లం – చిన్న ముక్క వెల్లుల్లి – 5 రేబలు దోసకాయ – 1 నిమ్మకాయ – 1 కొబ్బరి తురుము – 1/2 కప్ నూనె – 2 టేబుల్ స్పూన్లు ఉప్పు – రుచికి తగినంత నాటుకోడి పులుసు తయారీ విధానం: ముందుగా కిలో నాటుకోడిని శుభ్రంగా కడిగి, చిన్న ముక్కలుగా కోసుకొని పక్కన పెట్టుకోవాలి. ఆ తరువాత పాత్రలో నూనె పోసుకోవాలి. నూనె వేడయ్యాక అందులో అందులో అల్లం, వెల్లుల్లి రెబ్బలు వేసుకోవాలి. ఆ అల్లం, వెల్లుల్లి రెబ్బలు లేత గోధుమ రంగులోకి వచ్చేంత వరకు వేయించుకోవాలి. అలాగే తరువాత ఉల్లిపాయ ముక్కలు వేసుకొని అవి కూడా లేత బంగారు రంగులోకి వచ్చేంత వరకు బాగా వేయించుకోవాలి. అలాగే అందులోని కరివేపాకులు, కొత్తిమీర వేసుకొని వేయించుకోవాలి. ఆ తరువాత ఆ మిశ్రమంలో కట్ చేసుకొని పెట్టుకున్న నాటుకోడి ముక్కలను వేసుకోవాలి. వాటిని బాగా వేయించుకోవాలి. అందులో పసుపు, మిరియాల పొడి, కారం వేసుకొని అవి మొత్తం ముక్కలకు సరిగ్గా కలిసే విధంగా కలుపుకోవాలి. అలాగే అందులో కొంచెం నీరుపోసుకొని బాగా కలుపుకొని ఉడికించుకోవాలి. కూర మృదువుగా అయ్యాక మూత తీసి అందులో కొబ్బరి తురుము వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత రుచికి తగినంత ఉప్పు వేసుకోని బాగా కలుపుకోవాలి. చివరగా తోటకూర, దోసకాయ ముక్కలు వేసుకొని కొద్దిసేపు ఉ డికించుకోవాలి. ఆ తరువాత నిమ్మరసం పిండుకొని.. ఒక్క నిమిషం ఉడికించుకొని సర్వ్ చేసుకుంటే కనుక ప్రత్యేకమైన నాటుకోడి పులుసు సిద్ధమైనట్లే.

## బెంగాలీ స్పెషల్ 'లిక్కర్ ఛాయ్'



బెంగాలీ ప్రజలు పొద్దుపొద్దునే లిక్కర్ ఛాయ్ తాగుతుంటారు. కొంతమంది దీనిని బ్లాక్ టీ అని కూడా పిలుస్తారు. ఈ టీ ఆరోగ్యానికి కూడా చాలామేలు చేస్తుందని చెబుతారు. పొద్దున్నే అరకప్పు ఈ టీ తాగితే మత్తు వదిలిపోతుందని.. రీఫ్రెష్ అయిపోతారని బెంగాలీలు అంటుంటారు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ఈ ఛాయ్ తాగుతుంటే ఆ మజా మాటల్లో వర్ణించలేని టేస్ట్ ఉంటుందంటారు. మరీ బెంగాలీలు అమితంగా ఇష్టపడే లిక్కర్ ఛాయ్ ని మీరు కూడా మీ ఇంట్లో ఎలా చేసుకోవాలో ఇక్కడ చూడండి.

లిక్కర్ టీ తయారీకి కావాల్సిన పదార్థాలు –1 ఇంచు అల్లం –పావు టీ స్పూన్ మిరియాలు –3 టేబుల్ స్పూన్ల చక్కెర –1 టీస్పూన్ టీ పొడర్ –2 బిర్యానీ ఆకులు

లిక్కర్ టీ తయారీ విధానం –లిక్కర్ టీ కోసం 300 గ్రాముల నీళ్లు బాగా మరిగించి అందులో పంచదార వేసి నీళ్లను తెర్లకాగనివ్వాలి. –పంచదార కరిగి నీళ్లు తెర్లుతున్నప్పుడు అందులో బిర్యానీ ఆకులు, కచ్చాపచ్చాగా దంచిన అల్లం, కచ్చాపచ్చాగా దంచిన మిరియాలు వేసి హై ఫ్లేమ్ మీద పొంగనివ్వాలి. –నీళ్లు రంగు మారిన తర్వాత అందులో టీ పొడర్ వేసి హై ఫ్లేమ్ మీద ఒక నిమిషం మరిగించి స్టవ్ ఆఫ్ చేసేయండి. –ఈ టీనిని వడకట్టుకొని గ్లాస్ లో పోసుకుంటే తాగడానికి టేస్టీ లిక్కర్ టీ రెడీ.

## ముంబై ఫేమస్ వడాపావ్

**వడాపావ్ అంటే చాలా మందికి తెలిసే ఉంటుంది. ముంబైలో అత్యంత ప్రసిద్ధి చెందిన ఈ స్ట్రీట్ వంటకాన్ని ఇష్టపడని వారంటూ ఎవరూ ఉండరు. పెద్ద పెద్ద హీరోలు సైతం ముంబైకి వెళ్ళినప్పుడు దీనిని ఎంత ఇష్టంగా తింటూ ఉంటారు. ఇది చాలా అద్భుతమైన రుచితో ఉంటుంది. అలాగే దీనిని చేసుకోవడం కూడా చాలా సులభం. ముంబై స్టైల్‌లో ఈ వడాపావ్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**



వడాపావ్ తయారు చేసుకోవడానికి కావాల్సిన పదార్థాలు బంగాళాదుంపలు శనగపిండి పసుపు ఎండు మిరపకాయలు కొత్తిమీర రుచికి సరిపడా ఉప్పు నూనె పావ్ బన్స్

వడాపావ్ తయారీ విధానం ఈ వడాపావ్ తయారు చేసుకోవడానికి ముందుగా బంగాళాదుంపలను బాగా ఉ డికించుకోవాలి. అలాగే వాటిని మెత్తగా చేసుకొని పెట్టుకోవాలి. మెత్తగా చేసుకున్న బంగాళాదుంపలు పసుపు, ఎండు మిరపకాయలు, కొత్తిమీర, రుచికి సరిపడా ఉప్పు వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ తరువాత ఒక బౌల్ తీసుకొని అందులో శనగ పిండిని తీసుకోవాలి. అందులో కొద్దిగా నీరు కలుపుకొని పిండి మాదిరిగా చేసుకోవాలి. ఆ తరువాత బంగాళాదుంప మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఆ ఉండలను వేడి ఫ్రై చేయడానికి నూనె వేడి చేసుకోవాలి. నూనె వేడయ్యాక అందులో బంగాళాదుంప ఉండలను శనగ పిండిలో ముంచుకొని నూనెలో వేయించుకోవాలి. అలా అన్ని ఉండలను వేయించుకున్నాకా.. పావ్ బన్ను తీసుకోవాలి. ఆ బన్నును సగానికి చీల్చుకోవాలి. సగం చీల్చిన తరువాత అందులో బంగాళాదుంప వడను బన్ను మధ్యలో పెట్టుకోవాలి. ఆ తరువాత దానిపై కొత్తిమీర చట్నీ, ఇతర మసాలా సాంబార్‌ను పోసుకోవాలి. అంతే ముంబైలో ఎంతో ఫేమస్ అయిన వడాపావ్ సిద్ధమైనట్లే. దీనిని మీ ఇంట్లోనే ఓసారి ట్రై చేసి రుచి చూడండి. అద్భుతంగా ఉంటుంది అంతే.



## ఓట్స్ పకోడీ ఎప్పుడైనా తిన్నారా?

ఇన్ స్టంట్ ఓట్స్ పకోడి తయారీకి కావాల్సిన పదార్థాలు –1కప్పు ఓట్స్ –పావు కప్పు బియ్యం పిండి –పావు కప్పు శెనగ పిండి –1 పచ్చిమిర్చి –1 టీస్పూన్ కారం –1/4 టీస్పూన్ పసుపు –1/2 టీస్పూన్ గరం మసాలా పౌడర్ –2 ఉల్లిపాయలు –అల్లం వెల్లుల్లి పేస్ట్ –ఉప్పు –కరివేపాకు –కొత్తిమీర –జీడిపప్పు ఓట్స్ పకోడి తయారీ విధానం –ఓ బౌల్ లో 1కప్పు ఓట్స్ వేసి అందులో కొంచెం నీళ్లు పోసి తడిపి పక్కనపెట్టుకోండి. –రెండు నిమిషాల తర్వాత అందులో బియ్యపు పిండి, శెనగ పిండి, పచ్చిమిర్చి ముక్కలు, కట్ చేసిన కరివేపాకు, కొత్తిమీర తరుగు, ఉప్పు, కారం, పసుపు, గరం మసాలా పౌడర్, అల్లం వెల్లుల్లి పేస్ట్,ఉల్లిపాయ చీలికలు వేసి బాగా కలుపుకోండి. –కొంచెం కొంచెం నీళ్లు చల్లుకుంటూ పకోడి పిండిలా కొంచెం గట్టిగానే కలుపుకోండి.

అందులోనే కొన్ని జీడిపప్పులు కూడా వేసుకోండి. –ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చేడిన తర్వాత అందులో పకోడీలా పిండిని వేసుకోండి. ఉడికిన తర్వాత వాటిని ఓ ప్లేట్ లోకి తీసుకొని సర్వ్ చేసుకోవడమే.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma